# మాతృదేవత

పూర్వం నెపోలియన్ అనే చక్రవర్తి ఫ్రాన్సు దేశాన్ని పరిపాలిస్తూ వుండేవాడు. అతనికి తన సామ్రాజ్యాన్ని విస్తరింపజెయ్యాలనే కాంక్ష అధికంగా వుండేది.

అతడు, నిజానికి, చాలా బీద కుటుంబానికి చెందినవాడు. ముందు సైనికుడుగా చేరి, క్రమంగా అభివృద్ధిచెంది, స్వయం ప్రతిభవల్లనే చక్రవర్తిత్వాన్ని కూడా పొందేడు.

అతను చేసిన యుద్ధాల్లో ఎంతో మంది సామాన్య జనం మరణించేరు. అతని పేరు ప్రఖ్యాతులు, ప్రజల రక్తమాంసాలను బలి ఇచ్చి, ఆర్జించినవే! అందువల్లే మన కతను సామాన్యంగా, క్రూరుడుగా కనిపిస్తాడు.

కాని, మనం జాగ్రత్తగా అతని జీవితాన్ని పరికిస్తే మన హృదయాలను స్పందించే లక్షణాలు కొన్ని కన్పడతాయి.

## కొంటి కృష్ణమూర్తి

ఆ రోజుల్లో నెపోలియనే ఇంగ్లాండుమీద దాడిచెయ్యడానికి సిద్ధమయ్యాడు. ఇంగ్లాండుకీ, ఫ్రాంసుకీ మధ్య ఇంగ్లీషు ఛానలు అనే సముద్రభాగం వుంది. దాన్నంతా ఇతని నావికా దళాలు ఆక్రమించుకుని వున్నాయి. బ్రిటన్‌లో కూడా ప్రతీవాడూ ఆయుధాల్ని ధరించి వున్న రోజులవి. ఒక బ్రిటిష్ నావికుడు ఫ్రెంచి నావికా దళానికి దొరికి పోయేడు.

అతన్ని వాళ్లు నిర్బంధించలేదు. తమ సముద్రతీరంలో స్వేచ్ఛగా తిరగనిచ్చేవారు. అతని దృష్టి ఎప్పుడూ మాతృదేశంమీదే ఉండేది. అతడు కళ్ళతో, ఈర్ష్యతో, పక్షులు డోవర్ పర్వతాలకేసి ఎగరడాన్ని, కనబడేంతదూరం వరకూ చూస్తూ వుండేవాడు.

అక్కడ ఒంటరిగా ఆవిధంగా బాధపడడంకంటే ఏదైనా చిన్న నావలో భయంకరమైన పెనుతుపానులో, అది ఇంగ్లాండును చేరగల పక్షంలో, ప్రయాణం చెయ్యడమే మంచి దనుకున్నాడు.

రాత్రీ, పగలూ విశ్రాంతి లేక అక్కడే తిరిగేవాడు. ఒకనాడు పొద్దున్న, ఖాళీగా వున్న కట్టె పీపా ఏదో తనవైపు కొట్టుకు రావడాన్ని పరిశీలించేడు. దాన్ని తీసుకుని, దగ్గరగా వున్న గుహలో దాచి, కొన్ని రోజులు కష్టపడి, చిన్న నావగా తయారు చేసేడు.

అది వర్ణించడానికి వీలులేనంత అసహ్యంగా వుంది. అటువంటి దానిలో పిల్లకాలువ దాటడానికి యత్నించడం సాహసమే అవుతుంది. అలాంటిది ఆ చిన్న నావలో సముద్రాన్ని దాటడానికి ఎంతటి గొప్పవీరుడైనా వణుకుతాడనడంలో


## కవికోకిల శ్రీ దువ్వూరి రామిరెడ్డిగారి గ్రంథములు

| | | | | |
|---|---|---|---|---|
| 1 కవికోకిల గ్రంథావళి నాలుగవభాగము (సారస్వతవ్యాసములు & తెలుగు కవితలో క్రొత్త తెన్నులు) రూ 3-0-0 | 5. వనకుమారి | (కావ్యము) | 1-8-0 |
| | 6. కృషీవలుడు | ,, | 0-12-0 |
| | 7. జలదాంగన | ,, | 0-6-0 |
| 2 కవికోకిల గ్రంథావళి. అయిదవభాగము. (గులాబితోట) రూ 3-8-0 | 8 కడపటి వీడ్కోలు | ,, | 0-12-0 |
| | 9. యువక స్వప్నము | ,, | 0-8-0 |
| 3. కవికోకిల గ్రంథావళి. ఆరవభాగము. (పండ్లతోట) 3-8-0 | 10 పానశాల | ,, | 2-0-0 |
| | 11 పలితకేశము | ,, | 1-0-0 |
| 4. నలజారమ్మ (కావ్యము) 0-8-0 | 12. మిత్రార్థ శతకము | — | 0-4-0 |

ప్రతులకు, వ్యాపార నిబంధనలకు :

**కవికోకిల గ్రంథమాల**

పెమ్మారెడ్డిపాళెం, యెల్లాయపాళెం (P O), నెల్లూరు (జిల్లా)

గారడీవాడు రాళ్లు, మేకులు, సూదులు, కాగితాలు ఇంకా నానా చెత్త మింగేశాడు. గారడీ అయిపోయిన తర్వాత అందరివద్దకూ వెళ్ళి "ఒక్క కాసీ ఇవ్వండి బాబూ! బీదోణ్ణి. నిన్నటినుంచీ తిండి లేదు. ఆకలిగా ఉంది," అని అడుగుతున్నాడు. మొదటి నుంచీ గారడీ చూసి ఆనందిస్తున్న ఒక పెద్దమనిషి కోపంగా ఇలా అన్నాడు: "ఇంకా ఆకలి ఆకలంటా వేమిటోయ్, అన్ని తిన్న తరవాత?" పోపో."

సందేహం లేదు. దానికి తారు లేదు; చుక్కాని లేదు; తెడ్లు లేవు; తెర చాప లేదు; నావికా దిక్సూచి లేదు. అటువంటి నావలో నురగలు గక్కుతున్న సముద్రాన్ని దాటడానికి తయారయ్యేడు, ఆ బ్రిటిష్ నావికుడు.

అతని దురదృష్టమా అన్నట్టుగా చివరికి ఫ్రెంచి సైనికుల చేత పట్టుబడ్డాడు. ఆ పనికిరాని నావ కూడా వెటకారంగా చూస్తున్నట్టనిపించింది, అతనికి!

ఈ సంఘటన క్రమంగా నెపోలియన్ చెవుల్లో పడింది. అతన్ని వెంటనే పిలిపించేడు.

నెపోలియన్ చేతులు వెనక్కి కట్టుకుని రీవిగా నిలబడ్డాడు, శాంతి సమయంలోనూ, ప్రమాదావస్థలోనూ కలిగి వుండే సహజ స్థైర్య స్వభావాన్ని కనపరుస్తూ; ఇలా అన్నాడు.

"ఓ నావికుడా! నువ్విట్లాంటి నిరుపయోగమైన నావలో ఇంత గొప్ప సముద్రాన్ని దాటడానికి సాహసించేవు! ఈ నీ ధైర్యానికి కారణం నువ్వు ఎవతెనో గాఢంగా ప్రేమించి ఉండడమే అయి వుంటుంది."

నావికుడు, తడుముకోకుండా, జవాబిచ్చాడు, ఈ విధంగా "ప్రభూ! నాకక్కడ ప్రేయసి ఎవరూ లేదు. నేను నా మాతృదేవతను చూసి చాలా రోజులైంది. ఆవిణ్ణి చూడాలనే అభిలాషే ఇంత సాహసానికి పురిగొల్పింది.



నా తల్లి, నేను దూరమయ్యేనని ఈపాటికే, చాలా దిగులు పడి వుంటుంది."

నెపోలియన్ ఆశ్చర్య చకితుడై ఇలా అన్నాడు, "త్వరలో నీ మాతృదేవతను చూసే అవకాశాన్ని కల్పిస్తాను. మీ రిద్దరూ కూడా నా అభిమానాన్ని చూరగొన్నారు. సాహస స్వభావురాలైన మాతృమూర్తే ఇట్లాంటి సాహసవంతుణ్ణి కనగలుగుతుంది. అంటూ ఒక బంగారు నాణెం బహూకరించేడు.

తర్వాత, "శాంతి పతాకంతో అతన్ని మాతృదేశంలో వదల"మని ఆజ్ఞాపించేడు, తన నావికాదళానికి.

ఆ నావికునకు తర్వాత జీవితంలో దిన వెచ్చానికై దిగులుపడే రోజు లెన్నో కలిగేయి. అయినా సరే నెపోలియన్ బహూకరించిన బంగారు నాణెం మార్చుకుని, కడుపు నింపుకుందుకు ఇష్టపడేవాడు కాదు. దాన్ని ప్రాణపదంగా కాపాడుకునేవాడు.

అందువల్ల, భీభత్సమైన యుద్ధాలను జరిపించిన నెపోలియన్ మనకు కఠినాత్ముడని తోచినా నిజమైన మాతృభక్తి కలిగిన నావికునకు, శత్రుత్వాన్ని కూడా మర్చిపోయి, స్వేచ్ఛనీయడమేగాక బహుమతులిచ్చి, స్వదేశానికి పంపడంలో గల అతని హృదయ విశాలత్వాన్ని మనం గమనించాలి.

ఎంత శత్రువులైనప్పటికీ, ఎదటివారిలోని మంచిని గ్రహించే మంచి బుద్ధిని మనమూ అలవర్చుకోవాలి." ★